# మాదక ద్రవ్యాలు మటుమాయం కావాలి

## డిజిపి జితేందర్

సంగరెడ్డి టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు లేకుండా మటుమాయం చేయాలన్నది పోలీసులు లక్ష్యంగా పెట్టుకోవాలని డిజిపి డాక్టర్ జితేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులు (డిజిపి, సిఐ, ఎస్ఐ)లతో జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరితో కలిసి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్‌పి ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రం మాదక ద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు పోలీసులకు సహకరించాలన్నారు. మాదక ద్రవ్యాలతో బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. జిల్లాలో గంజాయ సాగు, రవాణా, సేవించడం లాంటివి లేకుండా చూడాలని జిల్లా పోలీసులకు సూచించామన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి, జిల్లాలోని డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.




# సిద్దిపేటలోని బిసి వెల్ఫేర్ హాస్టల్‌లో అధికారుల తనిఖీలు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 13,ప్రభాతవార్త :**

సిద్దిపేట పట్టణంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మెదక్ రీజియన్ డిఎస్‌పి సుదర్శన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు శానిటైజేషన్ ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, అడిట్ శాఖల అధికారులతో కలిసి తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు అటెండెన్స్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించడం లేదని హాజరుకానీ విద్యార్థులకు అప్సెంట్‌క బదులుగా డాట్లు మాత్రమే రిజిస్టర్‌లో నమోదు చేశారని దీంతో సరైన విధంగా అటెండెన్స్ రిజిస్టర్ నిర్వహణ లేదన్నారు. హాస్టల్‌కు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్‌లను ప్రతి రోజు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. తనిఖీల్లో 12 రకాల రిజిస్టర్‌లను మెయింటైన్ చేయడం లేదని తెలిందన్నారు. వార్డన్ రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేదన్నారు.తనిఖీలలో గుర్తించిన లోపాలనే పై స్థాయి అధికారులకు రికార్డు రూపంలో అందిస్తామన్నారు. తనిఖీలలో ఏసీబీ సీఐలు రమేష్, వెంకటేశ్వర్లు, లీగల్ మెట్రాలజీ అధికారి అనిల్‌కుమార్,ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీశిక, శానిటరీ అధికారి సైదులు, అడిట్ అధికారి సచిన్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయాలి

### -బ్యాంకర్లకు కలెక్టర్ ఆదేశాలు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులకు మాఫీ చేసిన రుణాలను వెంటనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో క్రెడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డిలోకి కలెక్టర్ కార్యాలయంలో రతు రుణమాఫీ, మహిళా శక్తి పథకాలపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు రుణాలను రెన్యూవల్ చేసి నగదు రూపంలో డబ్బులు అందచేలా చూడాలన్నారు. కొత్త రుణాలు, పాత రుణ రెన్యువల్ వివరాలను బ్యాంకుల వారిగాఅందించాలన్నారు. రుణమాఫీ సమస్యలు రైతుల నుంచి రాకుండా బ్యాంక్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళాశక్తి కేంద్రాల ఏర్పాటుకు బ్యాంకర్లు, మహిళా సంఘాలకు ఆర్థికంగా చేయుత అందించాలన్నారు. 2024-25ఆర్థిక సంవత్సరానికి 927.27 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో ఆగస్టు నాటికి 345.47 కోట్లు పూర్తి అయిందని, 309 కోట్ల రూపాయల గ్రౌండ్ అయిందన్నారు. బ్యాంకర్లు తమ వంతు చర్యలు తీసుకుని కార్యక్రమాలు విజయవంతం ఆయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా వ్యవసాయ అధికారి నరసింహ, ఎల్‌డిఎం గోపాల్‌రెడ్డి, జడ్పీ సిఈఓ జానకిరెడ్డి, మెప్మా గీత, డిప్యూటీ డిఆర్ఓ సంగారెడ్డి, డిఆర్‌డిఓ జంగారెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి జగదీష్, ఈడి ఎస్‌సి కార్పోరేషన్ చారి, ఆయా బ్యాంక్ అధికారాలు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## గొలిపర్తిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 13, ప్రభాతవార్త :**


జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రామాయంపేట మున్సిపాలిటీలో ఉన్న గొలిపర్తి గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులంతా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌తోపాటు తహశీల్దార్ రజినికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం వారు 50 సంవత్సరాలుగా రామాయంపేట పట్టణానికి మధిర గ్రామంగా ఉందని, అందువల్ల ఎలాంటి అభివృద్ధికి నోచుకోక అన్నివిధాలుగా నష్టపోయిందని వాపోయారు. రామాయంపేట మున్సిపాలిటీగా ఏర్పడి, గ్రామంలో ఉన్న ఉపాధిహామి పని దొరకకుండా పోయిందని, ఇలా అన్నివిధాల గ్రామానికి అన్యాయం జరుగుతుందని వివరించారు. కాగా గ్రామంలో ఓటర్ల సంఖ్య 950 నుండి 1000 మంది ఓటర్లు ఉంటారని, ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడడానికి తమ గ్రామానికి కూడా అర్హత ఉందని వారు తెలిపారు. కావున అధికారులు స్పందించి తమ గొలిపర్తి గ్రామాన్ని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల వరకు ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికిచెందిన తొంటవాలి యాదగిరి, శ్రీనివాస్, సిద్దరాములు, దుర్గలు, వెంకటి, చింతకింది శ్రీను, ఎర్రం సత్యం, సాదుల శ్రీను, బొగ్గుల సిద్దరాములు, ఎర్రం నువాన్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సైన్యం మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టరనవెంకటేశ్వర్లు, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు యాదవరెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్‌లలో నమోదు కాబడిన ఎస్సీ,ఎస్టీ అత్యాచచార నిరోధకకేసులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అత్యచార కేసులు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు జిల్లా అధికారులు వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 37 వార్డులుగా జహీరాబాద్ మున్సిపాలిటీ

### -మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరెడ్డి

**జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపాలిటీని 37 వార్డులుగా విభజిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ ఆమోదం పొందిన తర్వాత నూతనంగా జహీరాబాద్ మున్సిపాలిటీలో విలీనమైన రంజోల్, పస్తాపూర్, హోతి(కె), చిన్నహైద్రాబాద్ తదితర గ్రామాలతో కలసి నూతనంగా వార్డులు విభజించారు. ఒక వార్డులో 2వేల వరకు ఓటర్లు ఉండేలా అదికారులను వార్డులను విభజనచేశారు. గతంలో ఉన్న వార్డు నంబర్లు పూర్తిగా మారిపోయి కొత్త వార్డులుగా ఏర్పాడ్డాయి. బస్టాండ్ క్రింది కాలనీ చెన్నారెడ్డి కాలనీ, దత్తగిరి కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, వసంత్ విహార్ కాలనీ,సాయి నగర్ కానీ, శ్రీనగర్ తదితర కాలనీలతో మొదటి వార్డుగా ఏర్పడగా అక్కడి నుంచి శాంతినగర్‌లోని కొన్ని ప్రాంతాలను కలిసి 37వార్డుగా విభజ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


మాట్లాడుతున్న రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరంలో మంగళవారం రోడ్డు సెఫ్టీ కమిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. హెల్మెట్‌పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్ పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బోర్డ్‌లు, సూచికలు, సైన్ బోర్డ్‌లు, రేడియం బోర్డ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. మూలమలుపుల దగ్గర హెచ్చరికల బోర్డ్‌లు, స్పీడ్ లిమిట్ బోర్డ్‌లు ఏర్పాటుచేసి రోడ్డు గుంతలను పూడ్చివేయాలన్నారు. స్పీడ్ బ్రేక్‌లు ఏర్పాటు చేసి, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, రోడ్డు మరమ్మతులలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక పౌరుడు తెలుసుకోవాలని, రోడ్డు భద్రతపై బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందన్నారు. ప్రతి 3 నిమిషాలకు రోడ్డు ప్రమాదాల వల్ల ఒకరు చనిపోతున్నారని తెలిపారు. కొద్దిపాటి నిర్లక్ష్యం ఫలితంగా కుటుంబాలు రోడ్డు పాలవుతాయనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందన్నారు.రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రూల్స్‌ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు నిబంధనలను, సూచనలను పాటిస్తూ వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని పేర్కొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు గత చర్యలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, పోలీసు, ఎక్సైజ్, జాతీయ రహదారుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సోదరులు, మహిళలు, పక్కన గజ్వేల్‌లో మూసివున్న దుకాణ సముదాయాలు

# గజ్వేల్ బంద్ సంపూర్ణం

### -హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.. పాల్గొన్న మహిళలు

**గజ్వేల్/గజ్వేల్ టౌన్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):**

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని నిరసిస్తూ మంగళవారం గజ్వేల్‌లో హిందువుల ఐక్యత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు, హైందవ సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు, విద్యాసంస్థలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఉదయం నుండే తమ వ్యాపార సంస్థలను మూసివేసి కనివిని ఎరుగని రీతిలో హిందూ సోదరులు, మహిళలు జై శ్రీరామ్ నినాదాలతో అంగడిపేట హనుమాన్ దేవాలయం నుండి ఇందిరాపార్కు చౌరస్తామీదుగా కోర్టు వరకు హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గజ్వేల్ ఆర్డీఓ బన్సిలాల్‌కు బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడికి నిరసనగా వినతిపత్రం అందించారు. అలాగే ప్రజ్ఞాపూర్‌లో సైతం బంద్ సంపూర్ణంగా పాటించి యువకులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడులను అరికట్టాలని, ఇప్పటివరకు జరిగిన దాడుల్లో నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హిందువులపై దాడిచేసిన హిందువులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. ర్యాలీలో పాల్గొన్న వారిలో వేదపండితులు రాజశేఖరశర్మ, నందబాలశర్మ, శేషం శ్రీనివాసచార్యులు, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, దుర్గాప్రసాద్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నంగునూరి విజయలక్ష్మి, సత్యనారాయణ, రాం చంద్రాచారి, తుమ్మ నర్సింలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరేష్‌బాబు, బిజెపి నాయకుడు వెంకటరమణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మాజీ జెడ్‌పిటిసి పంగ మల్లేశం, వెంకటేశ్వరాలయం అధ్యక్షుడు బుక్క రమేష్, ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు శేఖర్‌గుప్త, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్‌గుప్త, రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామరాజు, వివిధ పార్టీల నాయకులు ఊడెం కృష్ణారెడ్డి, మల్లేష్ యాదవ్, మర్కంటి కనకయ్య, మధుసూదన్‌గుప్త, పేర్ల శ్రీనివాస్, కృష్ణమూర్తి, గుంటుకు రాజు, గుంటుకు శ్రీనివాస్, గంగిశెట్టి రవి, కుడిక్యాల రాములు, సందీప్, బలరాం, నాగు ముదిరాజ్, గోలి సంతోష్, సుంకరి బాల్‌కుమార్, అయిత సత్యం, గడియారం స్వామిచారి, కొనమైన కన్నాయాదవ్, మర్రి స్వామి, కళ్యాణ్, మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే లక్ష్యం

### సిపిఅనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

అధికారులు, సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ ద్వారా పరిశీలించాలని సీపీ డా॥అనురాధ సూచించారు. మంగళవారం సీపీ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా 100 నార్కోటిక్ డ్రగ్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పోర్ట్స్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించినప్పుడు తప్పకుండా కిట్స్‌ఉపయోగించాలన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా ముందుకుసాగుదామన్నారు. మారకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి బారిన పడే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంచూపుతాయన్నారు. మారకద్రద్యాల విషయంలో ఎంతటివారైన ఉపేక్షించొద్దన్నారు. మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉండాలని డ్రగ్స్‌రహిత తెలంగాణ సమాజం కోసం అందరం కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, త్రీటౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐ చంద్రం పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 16 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**కొమురవెల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న 16.30 క్వింటాళ్ల రేషన్ బియాన్ని కొమురవెల్లి ఎస్ఐ, సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియాన్ని కొమురవెల్లి గ్రామానికి చెందిన కడమంచి మల్లేశం, కడమంచి తిరుపతి ఇద్దరు కలిసి తుప్రాన్‌కు చెందిన సందీప్ అనే వ్యక్తికి అమ్మడానికి తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కొమురవెల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# కౌడిపల్లి హైవేపై వెలగని వీధి దీపాలు

### మరమ్మతుల పేరిట ఉన్న దీపాలను పీకేస్తున్న వైనం
### ప్రమాదాలకు నిలయాలుగా మారిన ప్రధాన కూడళ్లు

**కౌడిపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:**

నర్సాపూర్ నియోజక వర్గంలోని కౌడిపల్లి మండలం మీదుగా వెళ్లిన 765 డి జాతీయ రహదారిలో మండల కేంద్రమైన కౌడిపల్లిలో వంద మీటర్ల రోడ్డు నిర్మాణం జరిపి మధ్యలో డివైడర్ నిర్మాణం వేసి మధ్యలో ఏర్పాటు చేసిన ఐమాక్స్ విద్యుత్తు దీపాలు వెలుగకుండా గడిచిన 20 రోజుల నుండి కేవలం ఉత్సవ విగ్రహాలుగా స్థంబాలు నిల్చిపోయాయి. బంగారు తెలంగాణలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో రోడ్డులను వెడల్పుగా మార్చి దేశంలోనే పెద్ద జాతీయ రహదారియైన 49 జాతీయ రహదారికి అనుసంధానంగా 765డి జాతీయ రహదారిని గండి మైసమ్మ నుండి భైంస వరకు వయా బోదన్ మీదుగా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ నిధులు మంజూరీ చేయించిన రోడ్డు నిర్మాణం చేసిన విషయం విధితమే. 765డి జాతీయ రహదారి నిర్మాణం పూర్తి కాగా కేంద్ర మంత్రి చేతుల మీదుగా రోడ్డును ప్రారంభించారు. నేటికి ఐదు సంవత్సరాలు కాలేదు కాని కౌడిపల్లి మండలంలో వెంకట్‌రావు పేట గేట్ వద్ద డివైడర్లు ఏర్పాటు చేసి ఐమాక్స్ లైట్లు వెలుగులు చిమ్ముతుండగా, మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో 100 మీటర్ల వెడల్పుతో 2 కిల్లో మీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేసి దాదాపు 50


విద్యుత్ దీపాలు వెలగక చీకటి కమ్ముకున్న దృశ్యం

ఐమాక్స్‌లైట్లు ఏర్పాటుచేయగా, గత పక్షరోజుల నుండి కేవలం అక్కడక్కడ 10 లైట్లు మాత్రం వెలుగుతుండటం కోసమేరపు. జాతీయ రహదార్ల నిర్మాణం చేసిన గుత్తేదారుడు 5 సంవత్సరాల వరకు నిర్వహణ బాధ్యతకల్గి ఉంటాడన్న విషయం అందరికి తెలుసు. కాని జాతీయ రహదారి వెంబడి ఏర్పాటు చేసిన ఐమాక్స్‌లైట్ల నిర్వహణ బాధ్యత నైతికంగా నెరవేర్చక పోగా, రాత్రులందు రోడ్డు అంధకారంగా మారడంతో మూగ జీవాలు రోడ్డుపై భారీ వాహనాల వేగం కారణంగా ప్రాణాలు పోతున్నాయి. అంతే కాక గత కొన్ని నెలలుగా రహదారి ప్రధాన కూడలీల వద్ద అతి వేగం ప్రయాణించే వాహనాలతో రోడ్డు ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోని నిర్వహణ బాధ్యత తీసుకోవాల్సిన గుత్తేదారుడుపై గతంలోనే గ్రామపంచాయతీ సిబ్బంది లేదా ప్రజా ప్రతినిధులు ఫోను ద్వారా సమాచారం ఇవ్వగా, తూతు మంత్రంగా ఐమాక్స్‌లైట్లను మరమ్మత్తులు చేసి, కరెంట్ వోల్టేజ్ సరిపోవడం లేదు, వీటికి ప్రత్యేకంగా ఒక ట్రాన్స్‌పార్మర్ బిగించాలని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ ఎమ్మెల్యే సహకారంతో బాలురు గురుకుల పాఠశాల వద్ద ఐమాక్స్ విద్యుత్తు దీపాల సౌకర్యార్థం ట్రాన్స్‌ఫార్మర్ పెట్టించారు. అయినప్పటికి గత వారం రోజులుగా విద్యుత్తు దీపాలు వెలుగక పోవడంతో సదరు కాంట్రాక్టర్ మరమ్మత్తు పేరిట ఉన్న కాస్తా దీపాలను స్థంబాల నుండి తొలగించి, వాటి స్థానంలో ఎల్ఈడి బల్బులు బిగించడం జరుగుతుందని చెప్పి వెళ్లిపోయారు. అప్పటినుంచి కౌడిపల్లిలో జాతీయ రహదారిపై లైట్లు వెలుగక కారు చీకటి కమ్ముకుంటుంది. హైవేరోడ్డు కాంట్రాక్టర్ పర్యవేక్షణ లోపంతో రహదారిని అనుకుని ఉన్న కౌడిపల్లి చీకట్లో ఉన్న విషయం జాతీయ రహదారి ఉన్నతాధికారులు నిఘా లోపంతో మరిన్ని రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు పలువురు మేధావులు తెలియచేస్తున్నారు.

### జిల్లాలోని ఎఫ్‌పిఓ సెంటర్లలో

# రైతుల సభ్యత్వాల సంఖ్య పెంచాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలోని ఎఫ్‌పిఓ సెంటర్లలో రైతుల సభ్యత్వాల సంఖ్య పెంచాలని సీఈఓ డైరెక్టర్లను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ సెక్టార్ స్కీం ఫర్ ఫార్మేషన్ అండ్ ప్రమోషన్ అఫ్ 10.000ఎఫ్‌పిఓలలో భాగంగా జిల్లా లెవల్ మానిటరింగ్ కమిటి సమావేశం మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లాలో ఈఎస్ఎస్ స్కీం వలన 11 మండల క్లస్టర్లలో ఏర్పడిన 11 ఎఫ్‌పిఓలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోగల రైతులు కేంద్రస్థాయి పథకాలను ఉపయోగించుకునేలా చూడాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగంలో అభివృద్ధి చెందడం, పీఎంఎఫ్ఎంఈ ఉపాధిహామీ పథకాలలో పండ్లతోటలకు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఎంపిక చేసుకొని రైతులు ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యాన వనశాఖలో కూరగాయల పెంపకం, డ్రిప్ ఇరిగేషన్, అయిల్ పంప్ ప్లాంటేషన్ రైతులకు మేలు చేసే యూనిట్లను చెప్పి ప్రోత్సహించాలన్నారు. పథకాలను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం తోడ్పాటు అందించడానికి సిద్దంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాబార్డు డిడిఎం నిఖిల్, డిఅర్‌డిపిడి జయదేవ్ అర్య, ఎల్‌డిఎం హరిబాబు, డిఏఓ మహేష్, డిహెచ్ఎస్ఓ సువర్ణ పాల్గొన్నారు.

## హెచ్‌ఎంలను బాధ్యులుగా చేయడం సరికాదు

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్

**నారాయణఖేడ్, కల్హేర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ఎండిఎం నిర్వాహకుల తప్పులకు పాఠశాల హెచ్‌ఎంలను బాధ్యులు చేయడం సరైంది కాదని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో భోజన నిర్వాహణను ప్రత్యేక ఏజెన్సీల ద్వారా నిర్వహించి ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను నిర్వహణ బాధ్యతలనుంచి తప్పించాలని ఆయన అన్నారు. హెచ్‌ఎంలను బాధ్యులుగా చేస్తూ సస్పెండ్‌చేయడం విద్యశాఖలో ఒక నియమంగా తయారైంది. ఎటువంటి ముందస్తు షోకాజ్ నోటీసులు గాని మెమోలు గాని ఇచ్చి వివరణ కోరకుండానే నేరుగా సస్పెండ్‌చేయడం అవివేకం. హెచ్‌ఎంలు పాఠశాల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తునే ఎండీఎంను పర్య వేక్షిస్తున్నారు. కల్హేర్ మండలం బీబీపేట పాఠశాలలో గుడ్లు చెడిపోయినవి ఇచ్చినందున పిల్లలు అనారోగ్యం బారినపడ్డారని హెచ్‌ఎం నర్సింగ్‌ను సస్పెండ్ చేశారు. అసలు గుడ్ల ఏజెన్సీ ఏమైనా హెచ్‌ఎంలు నిర్వహిస్తున్నారా లేకవాటిని హెచ్‌ఎంలు ఉడికించారా అని అన్నారు. ఎండీఎం నిర్వహణ పర్యవేక్షణల నుంచి హెచ్‌ఎం, ఉపాధ్యాయులను తప్పించి ఇట్టి విధులను ఇతర ఏజెన్సీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రామచందర్ తదితరులు ఉన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

### రాష్ట్ర మహిళా సహకార కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ శోభారాణి


మాట్లాడుతున్న శోభారాణి

**జగదేవ్‌పూర్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** మహిళలు స్వశక్తితో ఎదగాలని రాష్ట్ర మహిళా సహకార కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ శోభారాణి అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్‌లోని పీస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె.నిమ్మయ్య ఆధ్వర్యంలో జీవ వైవిధ్యంపై మహిళలకు అవగాహన క్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ మహిళలు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. మహిళ సహకార సంఘం సంస్థ ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తామని, సంస్థ ద్వారా ఉత్సాహవంతులైన మహిళలకు వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రైతులు సేంద్రీయ వ్యవసాయంపై మక్కువ చూపాలని పీస్ సంస్థ డైరెక్టర్ కె.నిమ్మయ్య అన్నారు. పురుగుమందుల వినియోగం వల్ల ఆహార పదార్థాలు అన్నీ విషంగా మారి అనేక రోగాలకు గురవుతున్నామని, పాత పంటల విధానాన్ని అనుసరించాలని తెలిపారు. పీస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా జగదేవ్‌పూర్ మండలంలోని ఐదు గ్రామాల్లో సేంద్రీయ వ్యవసాయానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీస్ స్వచ్ఛంద సంస్థ వైస్ చైర్మన్ అరుణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కవిత, సిబ్బంది శోభ, నాగమణి, పద్మ, వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, మహేష్, మొహినొద్దీన్, వివిధగ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

### -మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలో మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు తిరంగ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు భారతదేశంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, చిన్న వయస్సు నుండి విద్యార్థుల్లో జాతీయవాదం పెంపొందాలని, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర విద్యార్థులకు బోధించాలని, అన్ని మతాలకు సమానంగా చూసేదే భారతదేశమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎంఎల్ఎన్ రెడ్డి, శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, నందారెడ్డి, ప్రభాకర్, రంజిత్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ, ఓబీసీ మొర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు నిర్మల రాకేష్, సాయి సన్నీ, బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది.


తిరంగ యాత్రలో పాల్గొన్న ఎంపీ రఘునందన్‌రావు



మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## రహదారుల మరమ్మతులకు నిధులు కేటాయించండి

**పటాన్‌చెరు, ఆగస్టు 13,ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో నూతన రోడ్ల నిర్మాణాలు, రహదారుల మరమ్మతుల నిమిత్తం 60 కోట్ల రుపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వినతి పత్రాన్ని అందించారు. మంగళవారం హైదరబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్కను కలిసి నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై ఆయన చర్చించారు. ప్రధానంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు నియోజవర్గ పరిధిలోని నూతన కాలనీలో ఏర్పాటు అవుతున్న తరుణంలో రహదారుల నిర్మాణం,అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశమని, మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నూతన రహదారుల నిర్మాణానికి 43 కోట్ల రుపాయలు, రహదారుల మరమ్మత్తులకు 17 కోట్ల రుపాయలు కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క... త్వరలోనే ఇందుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు.

## రికార్డుల్లో పేర్లు నమోదు చేసి పట్టా పాస్ బుక్‌లు ఇవ్వాలి

**కొండపాక, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేసిన సీలింగ్ భూములను రెవిన్యూ రికార్డుల్లో తమ పేర్లను నమోదు చేయలంటు బాధితులు మంగళవారం కొండపాక తహసీల్దార్ దిలీప్ నాయక్‌కు వినతి పత్రం అందించి కోరారు. కొండపాక గ్రామానికి చెందిన కొంత కొంత మంది నిరుపేదలకు గత 60 యేండ్ల కింద ప్రభుత్వం సర్వే నంబర్లు 182,184,185,186,190,191,192, 193లలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు భూమి కేటాయిస్తు పట్టా సర్టిఫికెట్లు సైతం పంపిణీ చేశారు కాని ఇపపటి 60 యేండ్ల నుండి ఇప్పటి వరకు తమ పేర్లను రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయాలేదని మొటం సత్తయ్య, మొట్టం అంకుష్, పొప్పరి గణేష్, సొప్పరి రమేష్, చుండు బిక్షపతిలు తెలిపారు. ఇప్పుడు కొంత మంది అధికార పార్టీకి చెందిన నాయకుని సహాయంతో కొంత మంది అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకొన్నారని వారు అరోపించారు. గత 60 యేండ్ల నుండి మేము కబ్జాలో ఉంటున్న సీలింగ్ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మమ్మల్ని ఇక్కడి నుండి ఖాళీ చేసి వెళ్లిపోవాలని, ఈ భూమి మాది అంటు బెదిరింపులకు పాల్పడుతున్నారని అసలు పట్టా దారులు తహస్దీదారును కలిసి విన్నవించుకున్నరు. ఇప్పటికైన మా పేర్లు రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేసి పట్టా పాస్ బుక్కులు అందించాలని కోరారు. పై సర్వే నంబర్లలో ఇక నుండి ఎలాంటి క్రయ, విక్రయాలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

## రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి



కొండపాకలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

**కొండపాక, ఆగస్టు 13, ప్రభాతవార్త :** గ్రామంలో అర్ధంతరంగా నిలిచి పోయిన రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మండల ప్రత్యేకధికారి అమిన బేగం పరిశీలించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ప్రజల అబిప్రాయాలను అడిగి తెలుసున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేసి నిర్మాణంలో భాగంగా కూల్చి వేసిన బొడ్రాళ్లను, గుడులను ప్రతిష్టించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, పిఆర్ఈఈ చిరంజీవి, ఎఈ తిరుపతిరెడ్డి, కార్యదర్శి నరేష్, గ్రామస్తులు కొమ్ము విజయ్ కుమార్, భాను చంద్రగౌడ్, మాజీ ఉప సర్పంచ్ అరె భాస్కర్, జంజిరపు నర్సింలు, మంచాల కనక రాములు, ఏర్పుల మల్లేశం, బుద్ది రమేష్, మల్లేశం, కనకయ్య పాల్గొన్నారు.

## దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయిస్తాం : డిఆర్‌డివో



మంగోల్ గ్రామంలో విచారణ జరుపుతున్న డిఆర్‌డిఒ బాలకృష్ణ

**కొండపాక, ఆగస్టు 13, ప్రభాతవార్త :** మంగోల్ గ్రామంలో ఉపాధి హామి పథకంలో నిధుల దుర్వినియోగం గురించి డిఆర్‌డిఒ బాలకృష్ణ అధ్వర్యంలో మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సంరద్బంగా గ్రామస్తులు వివిధ రకాల ప్రశ్నలు వేయడంతో అయన గత రెండు నెలల క్రితం జరిగిన ఉపాధి హామి సోషల్ అడిట్‌లో తెలిన వివరాలను గ్రామస్తులకు చదివి వినిపించారు. రూ॥ 3.54 లక్షలు వారి వారి వ్యక్తిగత అకౌంట్ల ద్వారా నిధులు డ్రా చేసినట్లు తెలిందని తెలిపారు, నిధులను అక్రమంగా గ్రామ ప్రత్యేకధికారి వీర్రాజు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, పీల్డ్‌అసిసెంట్ ముష్ణం బాగ్యలక్ష్మి వాడుకున్నట్లు నిరూపితం అయిందని వారి నుండి త్వరలోనే అట్టి డబ్బులను రికవరీ చేస్తామని తెలిపారు. అంతకు ముందు ఇంకుడు గుంతలు తీసి నెలలు గడిచిపోతున్న ఇప్పటి వరకు డబ్బులు రాలేదని కొంత మంది, గత 6 వారాల నుండి ఈజిఎస్‌లో పని చేసని కూలీలకు కూలీ డబ్బులు రాలేదని అయనకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఎంపిఒ వీర్రాజు, గ్రామస్తులు మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వీరేశం, బాలు, షాహిన్, లగిశెట్టి మహెందర్, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు పాటుపడతా : బూర మల్లేశం

**రామాయంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సమాజ సేవకు పాటుపడతానని పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్ బూర మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం నిజాంపేట మండలం నంది గామ గ్రామానికి విచ్చేసిన ఆయనను పద్మశాలి సంఘం అధ్యక్షుడు కట్ట ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి శాలువాతో సన్మానించారు. అనంతరం బూర మల్లేశం మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పద్మశాలీలకు ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మార్పు రావడంలేదని ఏ ప్రభుత్వం కూడా తమ పద్మశాలీలకు సంక్షేమ పథకాలు అందివ్వడం లేదన్నారు. రాష్ట్రంలోని పద్మశాలీలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసే లక్ష్యంగా తాను పనిచేస్తానన్నారు. ప్రస్తుత ప్రభుత్వంతో కొట్లాడి మన హక్కులను మనం సాధించుకుందాం అన్నారు. త్వరలోనే రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు జరుగుతున్నాయని, తాను కూడా రాష్ట్ర అధ్యక్షునిగా పోటీలో ఉన్నానని తనకు సహకరించి, ఎన్నికల్లో పద్మశాలిలు అంతా ఓటు వేసి గిలిపిస్తే పద్మశాలి సేవలో తాను కొనసాగుతా అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కట్ట ప్రభాకర్, రామాయంపేట మండల అధ్యక్షుడు మద్దెల రమేష్, బల్ల సుధాకర్, యాదగిరి, ఎం.వి. మోహన్, భూమేష్, అంబటి లక్ష్మీపతి, దేవస్థాన లక్ష్మణ్, కట్ట తిరుమల్, తిరుపతి, నర్సింలు, బాలకిషన్, బాలనందం, రామచంద్రం తదితరులున్నారు.



రాష్ట్ర కన్వీనర్ బూర మల్లేశంను సన్మానిస్తున్న ప్రభాకర్ తదితరులు

# నాణ్యమైన బోధన అందించాలి : ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట, ఆగస్టు 13,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేలా కృషిచేయాలని మెదక్ శాసనసభ్యులు రోహిత్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధి దర్పల్లిలోని జిల్లా ఉన్నత పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో సమస్యల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రోహిత్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పొరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విధులపట్ల నిర్లక్ష్యం వహించోద్దని సూచించారు. అనంతరం గ్రామంలో పర్యటించి మొక్కలను నాటారు. సూరారంకు చెందిన ఇంటర్ విద్యార్థి కుమ్మరి నిఖిల్ ఇటీవల డెంగ్యూతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దుబ్బయ్య, కమలమ్మ అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. కమలమ్మకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల ఫసియోద్దిన్ మృతి చెందగా అతని పిల్లలకు రూ.25వేల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను అందిస్తామని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే మండలంలో పర్యటిస్తున్న విషయం తెలుసుకున్న మండల న్యాయవాదులు తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన దృష్టికి తిసుకెళ్లారు. ప్రతి సంక్షేమ పథకం అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు. మండలంలో ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకరావాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ మాజీ సర్పంచి రాజిరెడ్డి, మాజీ మార్కేట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, మండల నాయకులు రాజశేఖర్ రెడ్డి, మెది గణేష్,ప్రభాకర్,రంగారావు తదితరులున్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు



నృత్యం చేస్తున్న విద్యార్థినిలు

## విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్తు : ప్రిన్సిపాల్

**పెద్దశంకరంపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు. మంగళవారం ఇంటర్ విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్ దశ కీలకమని, ఈ సమయంలో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డిని లెక్చరర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అనంతరాజ్, శ్రీశైలం, ప్రభాకర్, రాజు, జహీరాబేగం, సిబ్బంది అశోక్, సిద్ధయ్య, శారద తదితరులు ఉన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

**కొల్చారం, ఆగస్టు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో మంజీరా సొసైటీ వద్ద బాయర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో మంగళవారం రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. పంటల్లో వచ్చే సమస్యలైన జింక్ లోపం, గడ్డిమదులు, తెగుళ్లు, పురుగుల మందుల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఇన్‌ఛార్జి జితేందర్‌రెడ్డి, కుమార్, రైతులు తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్‌కు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు



హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**వెల్దుర్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తరువాత హైదరాబాద్‌కు వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికేందుకు మాసాయిపేట మండల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు హైదరబాద్‌కు తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మాసాయిపేట నుండి హైదరాబాద్‌కు తరలి వెళ్లారు.

## మళ్లీ ప్రారంభమైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులు

**వెల్దుర్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** మండలంలోని మాసాయిపేట గోడ గేటు (గతంలో పాఠశాల బస్సును రైలు ఢీ కొన్న రేల్వే గేట్) వద్ద గతంలో అండర్ బ్రిడ్జి పనులు జరిగాయి. కొద్ది రోజుల క్రితం పనులు ఆగిపోవడంతో మాసాయిపేట మండల బీజేపీ అధ్యక్షులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు దృష్టికి తేవడంతో, ఎంపీ రఘునందన్‌రావు కేంద్ర రైల్వే శాఖ మంత్రికి విజ్ఞప్తి చేయడంతో మంగళవారం నుండి పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. అందుకు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, కేంద్ర రైల్వే శాఖ మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రారంభమైన అండర్ బ్రిడ్జి పనులు



చిన్నశంకరంపేటలోని బీడీ కాలనీలో మురుగునీరు

## లోపించిన పరిశుభ్రత.. ఇబ్బందుల్లో ప్రజలు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వం, అధికారులు ఆదేశించినప్పటికి అవి క్షేత్రస్థాయిలో ఫలితం ఇవ్వడం లేదు. సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. కానీ వ్యర్థాల తొలగింపులో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాఉ. చిన్నశంకరంపేట పట్టణంలోని బీడీ కాలనీలో ఇంటింటికి నీటీ సరఫరా అయ్యే మిషన్ భగీరథ ట్యాంకు చుట్టూ చెత్తా చెదారంచేరి మురుగు నీరు పారుతుంది. ట్యాంకు నీటికి సరఫరా అయ్యే పైపులైన్‌లోకి మురుగు నీరు కలిస్తే ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉంది. ఎన్నిసార్లు అధికారుల దృషికి తిసుకెళ్లిన ఫలితం లేదని కాలనీ వాసులు తెలిపారు. కనీసం అధికారులు ఇటువైపు చూసిన దాఖలాలు లేవని, ఎదైన జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం అంటే ప్రభుత్వ కార్యాయాల ఆవరణలు శుభ్రం చేయడం కాదని, గ్రామాలలో కూడ క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. మా కాలనీకి ఏ ఒక్క అధికారి కూడ రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు నీరుచేరడంతో దుర్వాసన వస్తుందని, దోమలవ్యాప్తీ ఎక్కువగా ఉందని,ఎన్నిసార్లు గ్రామాధికారులకు తెలిపిన దోమల మందును పిచికారి చేయించడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో దామోదర్‌ను వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి రాలేదని, పరిశీలించి మురుగు నీటిని తోలగించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## అసైన్డ్ భూమిలో మైనింగ్

### రాళ్లకత్వ గ్రామస్తుల ఆందోళన

**పటాన్‌చెరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:** జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ పరిధిలో సర్వేనంబర్ 286 రైతులకు ఇచ్చిన అసైన్డ్ భూమిలో కొంత మంది యజమానులు మైనింగ్ యూనిట్లకు అనుమతి తీసుకొచ్చి పనులు కొనసాగిస్తున్నారని, మైనింగ్ అధికారులు అనుమతి ఇచ్చిన స్థలంలో మొండికుంట రాళ్లకత్వ గ్రామం పెద్ద చెరువుకు ప్రధాన కాలువ ప్రభుత్వంచే నిర్మించబడిన చెక్‌డ్యాం ముఖ్యంగా గతంలో హరిజనులకు అంటే దళితులకు కేటాయించిన ఇండ్ల స్థలం దళితులు అసైన్డ్ భూముల్లో అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు కాలువలను, చెరువులను పూడ్చివేస్తున్నారని, రైతులు,మత్స్యకార కుటుంబాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. గతంలో నెలకొల్పిన ప్రస్తుతం కొనసాగుతున్న క్వారీ బ్లాస్టింగ్‌ల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో కొత్త క్రషర్లకు అనుమతులు ఇచ్చారని తెలుసుకున్న గ్రామ ప్రజలు సంబంధిత అధికారులకు గ్రామ స్థాయి మండల రెవెన్యూ సంబంధిత అధికారులకు చెరువు కుంటల పైన పూర్తి నివేదిక సమర్పించినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పనులు కోనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక రైతులు అడ్డుకుంటే క్వారీ క్రషరూ యజమానులతో కుమ్మక్కై పోలీసులతో బెదిరింపులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానిక రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగాలకు ప్రభుత్వ వివిధ శాఖలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని తీవ్రంగా రాళ్లకత్వ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోవు రోజుల్లో ఇలాగే పనులు కొనసాగిస్తే చుట్టుప్రక్కల గ్రామ ప్రజలను రైతు సంఘాల యువజన సంఘాలు, మహిళా సంఘాలు, దళిత సంఘాలు అన్ని వర్గాలను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాడటానికి సిద్దంగా ఉన్నామని రాళ్ళకత్వ గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## ఆగస్టు 15న సరస్వతి విగ్రహావిష్కరణ

**పటాన్‌చెరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:** జిన్నారం మండలం మాదారం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మాజీ సర్పంచి సరితాగౌడ్ ఆధ్వర్యంలో సుమారు 1,20000 అక్షరాల లక్షా ఇరవై వేల రుపాయలతో సొంత నిధులతో సరస్వతి విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదిన మాజీ సర్పంచి సరితాగౌడ్ ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్




వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** జల్సాలకు అలవాటు పడి బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 13-08-2024 రోజున తెల్లవారు జామును 3.30 నిమిషాల సమయంలో చేగుంగ ఎస్ఐ ఆర్. బాలరాజు తన సిబ్బందితో కలిసి మాసాయిపేట గ్రామ శివారులోని శేరి ఈ పంజాబీ దాబా సమీపంలో ఎన్‌హెచ్ 44 రోడ్డుపై వాహనాల తనిఖీ చేస్తుండగా మాసాయిపేట గ్రామానికి చెందిన మోతి జనార్ధన్ (21) స్పెండర్ ప్లస్ బైక్ (టీఎస్15ఈబీ0298)పై మాసాయిపేట వైపు నుండి చేగుంట వైపు వెళ్తుండగా ఎస్ఐ అట్టి వ్యక్తిని ఆపగా అతను మోటార్ సైకిల్ వదిలిపెట్టి పారిపోవుటకు ప్రయత్నించాడని అతడిని ఎస్ఐ వారి సిబ్బందితో కలిసి పట్టుకొని విచారించగా మాసాయిపేట గ్రామస్థులైన అతని స్నేహితులు రేవల్లి లక్ష్మణ్, చింతల జగన్‌లు ఏ పని చేయకుండా తిరుగుతూ ఉన్నారు. వారికి కల్లు, మద్యం తాగే అలవాటు గలదని, ఇతర జల్సాలకు డబ్బులు అవసరమై సులభంగా డబ్బులు సంపాదించాలని, అందుకు మోటార్ సైకిల్‌లు దొంగతనం చేసి వాటిని అమ్మి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని సుమారు ఒక సంవత్సరం నుండి చేగుంట, రామాయంపేట, తూప్రాన్, మెదక్ టౌన్, నిజాంపేట, మేడ్చల్, హైదరాబాద్ ఏరియాలో ఇండ్ల ముందు పార్క్ చేసిన, రైల్వే స్టేషన్‌ల ముందు పార్కింగ్ చేసిన బైక్‌లను దొంగతనం చేసుకొని వచ్చిన వారికి పరిచయడం ఉన్న సిర్నాపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కు 6 బైక్‌లను అమ్మి వచ్చిన డ్బులను వారి జల్సాలకు వాడుకున్నామని, 8 బైక్‌లను తరువాత అమ్ముదామని మాసాయిపేట గ్రామంలో మోతె జనార్ధన్ ఇంటి సమీపంలో ఉన్న చెట్ల పొదలు దాచిపెట్టామని తెలిపి నేరం అంగీకరించినందున 15 బైక్‌లను స్వాధీనం చేసుకొని నేరస్థుడైన మోతె జనార్ధన్‌ను అరెస్టు చేసి జూడిషియల్ రిమాండ్‌కు పంపుతున్నామని, మిగితా నేరస్థులను త్వరలోనే పట్టుకొని వారిని కూడా రిమాండ్‌కు పంపిస్తామని అన్నారు.

స్వాధీనం 8 బైక్‌ల సొత్తు విలువ సుమారు 5,00,000 రూపాలయ వరకు ఉంటుందని తెలిపారు. నేరస్థుల వివరాలు ఏ2 మోతి జనార్ధన్ (మాసాయిపేట), ఏ2 రేవల్లి లక్ష్మణ్ (మాసాయిపేట), ఏ3 వడ్ల శ్రీకాంత్ (షిర్ణపల్లి మండల ఇందలవాయి, కామారిఎడ్డి జిల్లా), చింతల జగన్ (మాసాయిపేట) అని తెలిపారు.

### బాలాజీ హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

## నాలుగున్నర కేజీల కణితి తొలగింపు

**రామాయంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త :** అరుదైన శస్త్ర చికిత్స చేసి డాక్టర్ హేమరాజ్‌సింగ్ నేతృత్వంలోని టీం నాలుగున్నర కేజీల కణతిని తొలగించారు. బీబీపేట మండలం ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన ఎల్లవ్వ కొన్ని నెలల నుండి కడుపులో కణతితో బాధపడుతుంది. రామాయంపేట పట్టణంలోని బాలాజీ హాస్పిటల్‌ల సర్జన్ డాక్టర్ హేమరాజ్‌సింగ్, అనస్తీషియన్ డాక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలో శనివారం శస్త్ర చికిత్స నిర్వహించి నాలుగున్నర కేజీల కణతి తొలగించారు. తొలగించిన కణతిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌కు పంపించారు. ఆపరేషన్ సక్సెస్ అవ్వడంపట్ల హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రామరాజు, ఎల్లవ్వ భర్త వెంకటిలు ఆనందం వ్యక్తం చేశారు.

## పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి : ఎంపిడివో



మాట్లాడుతున్న ఎంపీడీవో దామోదర్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** గ్రామాల్లో పరిశుభ్రత, పారిశుధ్యానికి ప్రాధాన్యతనివ్వాలని ఎంపీడీవో దామోదర్ పంచాయతీకార్యదర్శులకు సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడి గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. సీజన్ వ్యాదులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మురికి కాలువలను శుభ్రం చేయించాలని, దోమల మందును పిచికారి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో పుర వీధుల గుండా, ప్రధాన రహదారుల వెంట మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, బోరు మోటారు చెడిపోతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో గిరిజారాణి, ఏపీవో లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను అందించాలి : విజయనిర్మల



ఎరువుల దుకణాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

**చిన్నశంకరంపేట,ఆగస్టు 13,ప్రభాతవార్త:** రైతుల అవసరాలను ఆసరాగా చేసుకోని నకిలి విత్తనాలను విక్రయిస్తు వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాదికారి విజయనిర్మల హెచ్చరించారు. మంగళవారం మండల పరిధి గవ్వలపల్లిలోని ఎరువుల దుకాణం, ప్రాథమిక వ్యవసాయ కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు నిల్వల వివరాలను బోర్డులో పొందుపర్చాలని, విత్తనాలను తిసుకున్న రైతుల వివరాలను రికార్డులో నమోదుచేయాలన్నారు. రైతులకు విక్రయించే మందులకు రశీదులను అందించాలన్నారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్‌లు ఉన్నారు.

## కళాశాల ప్రిన్సిపల్‌కు సన్మానం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 13,ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్ ఇటీవల బదిలిపై వెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో అధ్యాపకులు నాగేందర్‌ను, నూతన ప్రిన్సిపల్ శశిధర్‌ను ఘనంగా సత్కరించారు. గత 8 సంవత్సరాలుగా కళాశాలలో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేశానని, ప్రతి సంవత్సరం కళాశాలలోని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో ప్రిన్సిపల్ నాగేందర్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

## ఈతకు వెళ్లి యువకుడు మృతి

**పెద్దశంకరంపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:** పట్టణ శివారులోని ఇసుక మడుగులో మద్యం మత్తులో ఈతకు వెళ్లిన యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. ఎస్ఐ శంకర్ కథనం ప్రకారం... పట్టణంలోని ఇందిరా కాలనీకి చెందిన మహమ్మద్ ఇలియాస్(30) పట్టణ శివారులోని ఇసుక మడుగులో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి ప్రమదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడని అన్నారు. మహమ్మద్ ఇలియాస్ లారీ డ్రైవర్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడని చెప్పారు. ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం మహమ్మద్ ఇలియాస్ వ్యక్తిగత పనుల మీద ఇంటి నుండి బయటకు వెల్లాడని, సోమవారం సాయంకాలం నాందేడ్ యాదగిరి, ఎండి. షాదుల్, సుల్తాన్‌తో కలిసి ఇసుక మడుగు వద్ద మద్యం తాగారని తెలిపారు. అనంతరం ఇసుక మడుగులో ఈత కొట్టడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడని వివరించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు స్థానికులు ఇసుక మడుగులో ఎంత వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదన్నారు. మంగళవారం ఉదయం గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహన్ని బయటకు తీయడం జరిగిందన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి మహమ్మద్ హసీనా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

**కొల్చారం, ఆగస్టు 13 ప్రభాతవార్త:** మండల కేంద్రం శివారులోని పోలీస్ స్టేషన్ సమీపంలో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై అప్పాజిపల్లి గ్రామానికి చెందిన రాజబోయిన జోగయ్య, శంకరమ్మలు ఇరువురు దంపతులు వీల్‌ఛైర్‌పై నడుచుకుంటూ కొల్చారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తుండగా, కాజిపల్లి గ్రామానికి చెందిన కాసుల దాసు స్కూటీపై మెదక్ నుండి హైదరాబాద్ వైపు అజాగ్రత్తగా నడుపుతూ ఇరువురిని ఢీకొట్టడంతో జోగయ్య కాలు విరగగా వెంబడే మెరుగైన చికిత్స నిమిత్తం 108 సహాయంతో మెదక్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్‌మియా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.
ప్రభుత్వ ఉద్యోగ కల కలగానే మిగిలిపోయే

## పిడుగుపాటుతో పాడి ఆవు మృతి

**కోహేడ, ఆగస్టు 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ పరిధిలో గల మొత్తన్నపేట గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన వర్షంలో పిడుగుపాటు గురై చిట్టి రాజిరెడ్డి అనే రైతుకు సబంధించిన పాడి ఆవు మృతి చెందింది. దీంతో రైతు రాజిరెడ్డి బోరున విలపించారు. ఆవు మృతి చెందడంతో రూ.80వేల నష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని తాజామాజీ ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ కోరారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**పటాన్‌చెరు, ఆగస్టు 13,ప్రభాతవార్త:** జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం మున్సిపల్ పరిధిలో మంగళవారం ఉదయం గుర్తుతెలియని ఓ మహిళ మృతదేహం లభ్యం కావడంతో కలకలం రేపింది. బోల్లారం సిఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం...ఐడిఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని జెనెక్స్ పరిశ్రమ సమీపంలో దీనమైన స్థితిలో ఓ మహిళ మృతదేహం లభ్యమైందన్నారు. బీహర్ రాష్ట్రానికి చెందిన అస్రతి కాతూన్(25) కాళ్లకు బట్టతో కట్టి దారుణంగా గొంతు నులిమి చెసినట్టుగా పోలీసులు గుర్తించారు. కుళ్లిన స్థితిలోఉన్న మృతదేహన్ని ఈ మేరకు క్లూస్ టీం సభ్యులు విచారణ చేపట్టారు. మహిళకు సంబంధించి మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లయితే పోలీసులకు 8712656729 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సిఐ గంగాధర్ తెలిపారు.



చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న డీఈఓ వెంకటేశ్వర్లు

## విద్యార్థులను పరామర్శించిన డిఇఓ

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** కల్హేర్ మండలం బిబిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం భోజనం వికటించి నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందున్న 24మంది విద్యార్థులను మంగళవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు కల్హేర్, నారాయణఖేడ్ మండలాల విద్యాధికారులు శంక, విశ్వనాథ్‌తో కలిసి పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను డీఈఓ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షుడు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శులు బి ఏసప్ప, ఎం నరసయ్య, నరేస్, మండల నాయకులు హరిసింగ్, రాజు, విష్ణు, దేవదానం, నర్సింలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి



మామిడిపల్లిలో మిషన్ శక్తి వంద రోజుల ప్రత్యేక కార్యక్రమం దృశ్యం

**కంది, ఆగస్టు 13, ప్రభాతవార్త:** జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్‌శక్తి వందరోజుల ప్రత్యేక కార్యక్రమం, మాదక ద్రవ్యాల నిర్మూలనపై సంయుక్తంగా అవగాహన కార్యక్రమం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారి పల్లవి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హెల్ప్‌లైన్ నంబర్లు 100, 181, 1098 గురించి, లింగ సమానత్వం, ఆరోగ్య విద్య ఉద్యోగ అభివృద్దిల గురించితెలియచేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ స్వామి, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బదిలీలు చేయాలని ప్లకార్డులతో అధ్యాపకుల నిరసన



ప్లకార్డులుపట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

**నాగల్‌గిద్ద, ఆగస్టు 13, ప్రభాతవార్త:** 11 సంవత్సరాలుగా ఒకేచోట విధులు నిర్వహిస్తున్న తమను ఇతర కళాశాలలకు బదిలీలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండలంలోని మోర్గి గ్రామంలోని మోడల్ కళాశాలలో అధ్యాపకులు ప్లకార్డులు పట్టుకుని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగులకు బదిలీలు జరిగినా మోడల్ కళాశాలలో బదిలీలు చేయకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు ఇతర కళాశాలలకు బదిలీలు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులు డిమాండ్ చేశారు.

## ముదిరాజ్‌లను బిసి డి నుంచి ఏలో చేర్చాలి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

ముదిరాజ్‌లు ఉద్యోగ,ఆర్థిక సామాజిక రంగాలలో వెనకబడి ఉన్నారని అనంతరామన్ కమిషన్ గతంలోనే తెలిపిందని..కమిషన్ సూచనల మేరకు ముదిరాజ్‌లను బిసి డి కేటగిరి నుంచి బిసి ఏ కేటగిరిలోకి మార్చాలని సిద్దిపేట ముదిరాజ్ సంఘం నాయకులు జంగిటి శ్రీనివాస్, యామ ధర్మ, మిట్టపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బిసి ఏ కేటగిరిలోని కొన్ని కులాలు తమను బిసి ఏ కేటగిరిలోకి చేరనీయకుండా అట్టుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో అప్పటి సిఎం వైస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ జీవో ద్వారా ముదిరాజ్‌లను బిసి ఏలో చేర్చారని తర్వాత కోర్టు కేసుల వలన అది సాధ్యం కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ముదిరాజ్‌లను బిసి డి నుంచి బిసి ఏలో చేర్చాలన్నారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు యాదగిరి, సతీష్, లక్ష్మణ్, ప్రశాంత్,శ్రీనివాస్,రాజు,బాలకృష్ణ, సత్తి, నర్సింలు, రమేష్, రాజు, నాగరాజు, రాజు, రాజేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**కొమురవెల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** పోతిరెడ్డిపల్లి నుంచి పెద్దరాజపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణం, తపాసుపల్లి డ్యాం నుంచి మాధవరెడ్డి డ్యాం బయన్న చెరువులోకి వాటర్ నింపి రైతాంగాన్ని ఆదుకోవాలన పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. కార్యక్రమంలో జింకల పర్వతాలుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రం,అరెపల్లి లక్ష్మణ్, వెంకటరెడ్డి, కనకయ్య, బాల్‌రెడ్డి, కుమార్, నవీన్,రాజబాబు,నరేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజశ్వేర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# కుకునూరు పిహెచ్‌సిలో సర్వత్రా నిర్లక్ష్యం

### కలుషిత ఆవరణతో తగ్గుతున్న రోగుల సంఖ్య

**కొండపాక, ఆగస్టు 12 ,ప్రభాతవార్త :** కుకునూరుపల్లి పిహెచ్‌సిలో వైద్య సేవలు అందించడంలో వైద్యురాలు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తుడడంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజు రోజుకు తగ్గిపోతున్నది. మూడు రోజుల నుండి కంటింజెన్సీ వర్కర్(స్వీపర్) డ్యూటీకి రాకపోవడంతో ఆసుపత్రిలో మొత్తం చెత్త చెదారం పడి దుర్వాసన రావడంతో రోగులు ముక్కులు పట్టుకొని కూర్చున్నారు. కంటింజెన్సీ వర్కర్ వైద్యురాలు ఆసుపత్రికి వచ్చినరోజు వస్తుందని, రానిరోజు మానేస్తుందని గ్రామస్తులు తెలిపారు. వైద్యురాలు ప్రతి రోజు ఉదయం 10.30 తర్వాతే వస్తుందని స్థానికులు తెలిపారు. ఆమె ఏ రోజూ ఆసుపత్రికి రావడానికి సమయం పాటించడం లేదని తెలిపారు.



ఆసుపత్రిలో చెత్త

మూడు నెలల క్రితం వైద్యురాలి పనితీరు బాగా లేదని సిబ్బంది అంత కలిసి రెండు సార్లు డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో యూనియన్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన అప్పుటి డిఎం అండ్ హెచ్ఓ శ్రీనివాస్ ఎన్నికల కోడ్ అయిపోగానే ఆమెను అక్కడి నుండి పంపిస్తానని సంఘం నాయకులకు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. గతంలో వైద్యం కోసం పిహెచ్‌సికి ప్రతి రోజు 90 నుండి 100 వరకు వచ్చెవారు, ప్రస్తుతం ఆ సంఖ్య బాగా తగ్గిపోయింది. అంతేకాకుండా ప్రతి నెలలో డెలివరీల సంఖ్య సైతం బాగా తగ్గిపోయింది. ఇప్పటికైనా డిఎం అండ్ హెచ్ఓ చర్యలు తీసుకొని ఆసుపత్రిలో సరైన సమయంలో ఎక్కువ మందికి వైద్య సేవలు అందించేలా చూడలని స్థానికులు కోరుతున్నారు.



నారాయణఖేడ్‌లో క్రికెట్ టౌర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌డిఓ చక్రవర్తి

## క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఆర్‌డిఓ

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** పట్టణంలో మంగళవారం నిర్వహిస్తున్న క్రికెట్ టౌర్నమెంట్‌ను ఆర్‌డిఓ చక్రవర్తి ప్రారంభించారు. క్రీడాకులకు ఆర్‌డిఓ శుభాకాంక్షలు తెలిపి ఆల్ ద బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, మున్సిపల్ కమీషనర్ జగ్జీవన్, మాజీ ఎంపిపి అధ్యక్షులు రమేష్ చౌహాన్, జిల్లా స్థాయి నాయకులు పండరి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాంబండ పాఠశాలకు ల్యాప్‌టాప్ అందజేత

**శివ్వంపేట, ఆగస్టు13 ప్రభాతవార్త:** మండలంలోని పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్తా సొంత నిధులతో ల్యాప్‌టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అదేవిధంగా విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని రాబోయే రోజుల్లో మంచి స్థానంలో ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పాఠశాలకు ల్యాప్‌టాప్ అందజేసిన మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్తాకు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, ఉపాధ్యాయులు వామన్ శర్మ, శ్రీధర్‌రావు, నాయకులు నవీన్‌గౌడ్, గోపాల్, కృష్ణ, యాదగిరి, వేణుగోపాల్‌రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం : ఆవుల రాజిరెడ్డి

**శివ్వంపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:** సిఎం సహాయ నిధి పేదలకు వరం అని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డికి మంజూరైన 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు మెరుగైన వైద్యం కోసం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్త, బండారి గంగాధర్, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, రాఘవరెడ్డి, బాసంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మంతూరి రమేష్‌గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు మురళీగౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిర్లింగ ఆలయంలో లక్ష బిల్వార్చన

**పెద్దశంకరంపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:** శ్రావణ మాసం పురస్కరించుకొని జ్యోతిర్లింగ ఆలయంలో భక్తుల పూజలు కొనసాగుతున్నాయి. మంగళవారం స్వామివారికి లక్ష బిల్వార్చనను ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యనరకమాలను చేపడుతున్నట్లు, భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యార్థులకు పరామర్శ

**నారాయణఖేడ్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** కలుషిత ఆహారం తిని 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన కల్హేర్ మండలం బీబీపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం జరిగింది. ఆహారం తిన్న కొంత సేపటికి 24 మంది విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. ఉపాధ్యాయులు రెండు అంబులెన్సులో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విద్యార్థులకు చికిత్సలు చేయించారు. డాక్టరు సంధ్యరాణి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఎం నారాయణ ఖేడ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న విద్యార్థుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. 24 మంది చికిత్సలు పొందుతుండగా అందులో 20 మంది ఆసుపత్రి నుంచి డిశార్చి అయ్యారు. నలుగురు విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. వీరి ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్ ఏరియా ఆసుపత్రి సూపరింటెడెంట్, డాక్టరు ప్రతిభ ఎంపి హెచ్‌సీ సిర్గాపూర్, శ్రీనివాస్ ఎంఎల్ హెచ్‌పీ, హెల్త్ ఆసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరామర్శిస్తున్న డాక్టర్ సంధ్యరాణి డీఎంఅండ్‌హెచ్ఓ



మాట్లాడుతున్న అరుణ్

## ముంపు గ్రామాల కల్లుగీత కార్మికులను ఆదుకోవాలి

### -సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండికింద అరుణ్

**గజ్వేల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** ముంపు గ్రామాల కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బండికింద అరుణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మల్లన్నసాగర్ ముంపు గ్రామాలైన వేములఘాట్, కిష్టాపూర్, ఎర్రవల్లి, సింగారం, పల్లెపహాడ్ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కేజికేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకాగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన నాయకులను స్మరించుకున్నారు. కల్లుగీత కార్మికులు ప్రమాదానికిగురై చనిపోయినవారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ.10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ.లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా నెలరోజుల్లోగా చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కేజికేఎస్ నాయకులు యాదగిరిగౌడ్, కీసరి వెంకట్‌గౌడ్, రవిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, పల్లె రాజుగౌడ్, మారగోని స్వామి, సింగారం భాస్కర్‌గౌడ్, కిష్టాగౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు వీడ్కోలు



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పూర్వపు ప్రధానోపాధ్యాయుడు మధునాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటమ్మ, ప్రేమలత, బాలస్వామి అందరూ విద్యార్థులను ఎంతో చక్కగా తీర్చిదిద్దారని, అదే ప్రోత్సాహంతో మేము విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులను శాలువా,మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాణి, శారద, నరేష్ పాల్గొన్నారు. వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు అందరికి స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, చాక్లెట్లు, బిస్కెట్లను పూర్వ ఉపాధ్యాయులు అందజేశారు.

## కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### -ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 13 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో మంగళవారం ఎస్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయులకు టైమ్ స్కేల్ వర్తింపజేయాలని, అదేవిధంగా రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా అన్నిరకాల సెలవులు వర్తింజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన డీఏలు మంజూరు చేయాలని, పీఆర్సీ నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలన్నారు. 5000 పీఎస్‌హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి బీఎడ్ అర్హతతో ఎస్జీటీలతో భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపతిగౌడ్ శ్రీనివాస్, అశోక్, సత్యనారాయణ, దిలీప్, అరుణ్, రత్నాకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటున్న ఉపాధ్యాయులు

# చిగురిస్తున్న ప్రాణాంతక చెట్లు.. భయాందోళనలో ప్రజలు

**బెజ్జంకి, ఆగస్టు 13,ప్రభాతవార్త :** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నానుడి తమ జాతికి వర్తించదని రుజువు చేస్తున్నాయి. ఈ కొనోకార్పస్ చెట్లు ఈ చెట్లు మానవ మనుగడకు పర్యావరణానికి హాని కలిగిస్తాయంటే అతిశయోక్తి కాదు. పచ్చని చెట్లతో వాతావరణంలో ఆక్సిజన్ శాతం పెరిగి జీవం మనుగడ ఆరోగ్యంగా వృద్ధి చెందుతుంది. అందుకే మొక్కల పెంపకాన్ని చెట్ల సంరణకు ప్రభుత్వాలతో పాటు పర్యావరణవేత్తలు చెట్ల ప్రేమికులు చెట్లను పెంచాలని అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నారు. అదే రీతిలో ఈ కొనోకార్పస్ మొక్కలను తొలగించాలని ఆవేదనకు వ్యక్తం చేస్తున్నారు. కొనో కార్పస్ చెట్లు ముఖ్యంగా కాలాలతో పని లేకుండా ప్రతి కాలంలో పచ్చగ చూడడానికి ఆహ్లాదకరంగా కనిపిస్తాయి. అక్టోబర్, నవంబర్,డిసెంబర్ మాసాల్లో ఈ చెట్లు పూత వల్ల శ్వాసకోస సంబంధిత వ్యాధులు, ఇతరత్రా చర్మ సమస్యలు ఉత్పన్నవుతాయని గుర్తించి అప్పటి బిఆర్ఎస్ సర్కారు ఈ మొక్కల పెంపకాన్ని నిషేధించి తొలగించాలని ఆదేశాలు జారీ చేసిన ఫలితం లేదు. ఇదిలా ఉండగా మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రోడ్డులోగల డివైడర్ మధ్యలో గత ప్రభుత్వ హయాంలో హరితహారంలో భాగంగా కొనో కార్పస్ చెట్లను నాటారు. ఈ చెట్లు ప్రాణాంతకమైనవని గుర్తించిన అనంతరం కొద్ది దూరం వరకు మాత్రమే పూర్తిగా తొలిగించి మరి కొంత దూరం చెట్ల కొమ్మలను నరికివేశారు. అవి ప్రస్తుతం చిగురించి ఎపుగా పెరగడంతో స్థానికులు ఆందోళనలకు గురవుతున్నారు. అలాగే గూడెం గ్రామంలోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సైతం ఈ కొనో కార్పస్ మొక్కలు నాటగ ఇప్పుడు అవి ఎపుగా పెరిగి పూతదశలో ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు మానవునికి,పక్షులకి ఎలాంటి ఉపయోగం లేని ఈ చెట్లను పూర్తి తొలిగించి వాటి స్థానంలో పూల మొక్కలను నాటాలని ప్రజలు కోరుతున్నారు.



ఎపుగా పెరిగిన కొనో కార్పస్ చెట్లు



హైదరాబాద్‌కు తరలివెళుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## విజయోత్సవ సభకు తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చాక మొదటిమారు ఆగస్టు 13న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుల మంద కృష్ణమాదిగ హైద్రాబాద్‌కు వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా స్వాగతం పలికి విజయోత్సవ సభలో పాల్గొనేందుకు నియోజకవర్గం నుంచి ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ అధ్వర్యంలో చింతల్‌ఘాట్ చౌరస్తాలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి హైద్రాబాద్‌కు తరలివెళ్లారు. విజయోత్సవ సభకు ఎంఎస్‌పి నాయకులు ఉల్లాస్, జైరాజ్, రవి, మైకల్, నర్సింలు, ప్రణయ్, పద్మారావు, సునీల్, సందేశ్, శాంసన్, నగేష్, టింకు, లాజర్, ద్యాని, శ్రీకాంత్, సుకుమార్, కిట్టు, అజయ్,జనార్దన్, శ్రీను, మాణిక్యం, రాంచందర్, రాజు, పవన్, దిలీప్, రాము, అనిల్, సునీల్ మాదిగ తరలివెళ్లారు.

## విద్యార్థులు లేఖా నైపుణ్యాన్ని పెంచుకోవాలి



లేఖలు రాసిన విద్యార్థులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 13,ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బక్రిచెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే అవ్వ, తాతలకు ఉత్తరాలు రాయించడం జరిగింది. సెల్లు మాయాజాలంలో పడి ఉత్తరాలు రాసే అలవాటును మర్చిపోతున్నారు. ఇలాంటి సమయంలో విద్యార్థులు లేఖ రచన నైపుణ్యాలను పెంచుకోవాలనే సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.నాగేందర్ రెడ్డి అన్నారు.పత్తిపాక ఫౌండేషన్, గరిపల్లి ట్రస్ట్ సంయుక్త ఆధ్యరంలో గేయకార్యశాలను నిర్వహించారు. విషయ నిపుణులుగా కార్యశాల కన్వీనర్ వర్కోలు లక్ష్మయ్య, గేయం రాసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు రాసిన లేఖలను పోస్ట్ ఆఫీస్‌కు వెళ్లి పోస్ట్ బాక్స్‌లో వేశారు. లేఖలో ప్రతిభ కనబరిచ్చిన 30 మంది విద్యార్థులకు ఆగస్టు 15న ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాగేందర్‌రెడ్డి, పూర్ణచందర్‌రావు,అనిల్‌కుమార్,సుహాసిని,శ్రీశైలం, లక్ష్మయ్య, ఆగయ్య, శ్రీనివాస్,సరిత, అంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎల్‌ఓసి అందజేత

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బక్రిచెప్యాల గ్రామానికి చెందిన కొత్తపల్లి యాదగిరి కుమారుడు వరప్రసాద్ బ్రెన్ ట్యూమర్ వ్యాధి బాధపడుతున్నారు. వ్యాధి అపరేషన్ చేయడానికి డబ్బులు లేకపోవడంతో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ దృష్టికి తీసుకరగా జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖతో మాట్లాడి సిఎం సహాయ నిధి నుంచి రూ.2 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించి బాధితునికి అందజేశారు.కార్యక్రమంలో డిసిసి మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ, అనిల్ యాదవ్, షాబుద్దీన్,వనజ. మాదుగుల రాములు,పిండి అనిల్‌కుమార్,వెలికట్ల శ్రీను తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తాం

### -కార్పొరేటర్‌కు జలమండలి ఎండి హామీ



జలమండలి ఎండికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మంగళవారం జలమండలి ఎండి అశోక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని మంత్రి దామోదర్ రాజనర్సింహా ఎండోసే చేసిన ఉత్తరాన్ని అందచేశారు. డివిజన్ పరిధిలో అంగర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్‌లైన్ నిర్మాణానికి 5.50 కోట్లు మంజూరు చేయాలని వినతి చేయగా స్పందించిన ఎండి అశోక్‌రెడ్డి 50వాతం నిధులను మంజూరు చేస్తామని ఎండి హామి చేసినట్లు కార్పోరేటర్ వివరించారు. డ్రైనేజి లైన్‌ల మంజూరు కొరకు రామచంద్రారెడ్డి నగర్‌లో 85 లక్షలు, మల్లికార్జున్‌నగర్‌ఓ 15లక్షలు, కాకతీయనగర్‌లో 67.80 లక్షలు, శ్రీ సాయి నగర్ కాలనీలో 18.70 లక్షలు, ఓల్డ్ రామచంద్రపురంలో 23 లక్షలు, అశోక్ నగర్‌లో 23లక్షల మంజూరు కొరకు ప్రతిపాదనలు పంపినట్లు కార్పొరేటర్ పష్పనగేష్ తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రాపురం కాంగ్రెస్ నాయకులు మావీన్ గౌడ్, పీటర్ తదితరులు ఉన్నారు.

## వంతెన నిర్మాణానికి ఆదేశాలివ్వండి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న పిఆర్‌టియుటిఎస్ నాయకులు

**పాపన్నపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** కొత్తపల్లి-యూసుఫ్‌పేట గ్రామాల మధ్య అర్ధాంతరంగా ఆగిపోయిన వంతెన నిర్మాణానికి ఆదేశాలు ఇవ్వాలని పిఆర్‌టియుటిఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ లక్ష్మణ్ బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టియుటిఎస్ మండల ప్రధాన కార్యదర్శి పంతులు రాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మహేష్‌కుమార్‌లు మాట్లాడుతూ వంతెన నిర్మాణం పనులు అర్థాంతరంగా ఆగిపోవడంతో అటుగుండా ప్రయాణం సంకటంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. అధికారులు స్పందించి ఆగిపోయిన వంతెన నిర్మాణం పనులు ప్రారంభించేలా సంబంధీకులకు ఆదే శాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు రామ్‌రెడ్డి, విక్రాంత్, సురేష్, సంతోష్ కుమార్, శ్రావణ్ కుమార్, నాగేశ్వర పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి : ప్రిన్సిపాల్

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితేనే అనుకున్న లక్ష్యం సాధిస్తారని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికను అలవర్చుకోవాలని, చెడు స్నేహాలు, వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు గురువులతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్, రాజిరెడ్డి, వెంకటరమణ, హాషమ్, మాధురి, మల్లేశం, నరేష్‌రెడ్డి, ఉపేందర్, అష్రఫ్, గంగలక్ష్మి, నర్సింలు, అధ్యాపకేతర బృందం రాజు, భవానీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.